# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక


సోమవారం,
జూన్ 15, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## ఇరాన్ నిధులపై ట్రంప్ మెలిక.. లక్ష కోట్ల నిధులపై వీడని ప్రతిష్టంభన



- అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం ఖరారు
- 3 నెలల సైనిక ఉద్రిక్తతలకు ముగింపు
- జూన్ 19న స్విట్జర్లాండ్‌లో అధికారికంగా సంతకాలు
- హర్మూజ్ జలసంధిపై ఆంక్షలు ఎత్తివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- నిలిచిపోయిన నిధుల విడుదలే ఒప్పంద అమలుకు కీలకం

## కొత్త మలుపు తీసుకున్న టీఎంసీ తిరుగుబాటు వ్యవహారం!

- టీఎంసీకి షాక్ ఇచ్చిన 20 మంది లోక్‌సభ ఎంపీలు
- నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీలో తమ వర్గం విలీనం
- బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు మద్దతు ప్రకటన
- స్పీకర్ ఓం బిర్లాను కలిసి లేఖ అందజేసిన నేతలు



# హెచ్చరించా.. అయినా ఫలితం లేదు



- వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలం కావడంపై సీఎం ఆగ్రహం
- ముందస్తు అలర్ట్‌లు ఉన్నా విఫలమైన ప్రభుత్వ యంత్రాంగం
- ట్రాఫిక్ స్తంభన, విద్యుత్ అంతరాయాలపై అధికారులకు క్లాస్
- మున్సిపల్, పోలీసు శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే కారణమని వ్యాఖ్య
- బాధ్యులపై చర్యలకు సీఎస్, డీజీపీకి ఆదేశాలు
- ఇకపై వర్షాల సమయంలో అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలని హెచ్చరిక
- అవసరమైతే నేనూ రోడ్లపైకి వస్తా: సీఎం రేవంత్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరాన్ని ఇటీవల కురిసిన భారీ వర్షాలు ముంచెత్తిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ సంబంధిత శాఖలు స్పందించకపోవడం వల్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండిపడ్డారు. జూన్ 9న కురిసిన వర్షాలతో నగరంలోని ప్రధాన రహదారులు నీటమునిగిపోవడం, గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వంటి పరిణామాలు ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు. వర్షాకాలానికి ముందే నిర్వహించిన సమీక్ష సమావేశంలో తాను స్పష్టమైన సూచనలు చేసినప్పటికీ వాటిని అధికారులు అమలు చేయలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన చోట నిర్లక్ష్యం ప్రదర్శించారని, ఫలితంగా నగర ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ముఖ్యంగా మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్, జలమండలి శాఖల మధ్య సమన్వయం లేకపోవడం సమస్యలను మరింత పెంచిందని అభిప్రాయపడ్డారు. వర్షం ప్రారంభమైన వెంటనే స్పందించాల్సిన సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడం వల్ల రహదారులపై నీరు నిలిచిపోయిందని సీఎం పేర్కొన్నారు. చెట్లు కూలిపోవడం, విద్యుత్ లైన్లు దెబ్బతినడం, ట్రాఫిక్ మళ్లింపులు సకాలంలో జరగకపోవడం ప్రజల ఇబ్బందులకు దారితీసిందన్నారు. ఈ అంశాలన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఆదేశించారు. ఇకపై వర్షాల సమయంలో ఏ శాఖా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సీఎం స్పష్టం చేశారు. పురపాలక, హైడ్రా, జలమండలి, ట్రాఫిక్, పోలీసు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. పోలీసు కమిషనర్ నుంచి ఫీల్డ్ సిబ్బంది వరకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అవసరమైతే తాను కూడా నేరుగా రోడ్లపైకి వచ్చి పరిస్థితులను సమీక్షిస్తానని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని సీఎం ఆదేశించారు. నగరంలో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక కార్యాచరణ

(మిగతా 2వ పేజీలో)



## సొంత పార్టీ నేతలనే టార్గెట్ చేస్తున్నారు

- సీఎం రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- మీనాక్షి నటరాజన్ నామినేషన్
- వ్యవహారం వెనుక రాజకీయ కక్ష
- అవినీతి విషయాలు అధిష్ఠానానికి
- చెప్పినందుకే ఆమెకు ఇబ్బందులు : కేటీఆర్
- ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలిలో
- కలిసిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజం
- వచ్చే ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలని పిలుపు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ఇప్పుడు సొంత పార్టీ నేతలనే లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ నేత

(మిగతా 2వ పేజీలో)

## ఆరోగ్య భద్రతలో భారత్ కొత్త మైలురాయి

- ఆయుష్మాన్ భారత్‌పై ప్రధాని మోదీ గర్వం
- పేదలకు నాణ్యమైన వైద్య సేవల భరోసా
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య రక్షణ పథకం
- తక్కువ ధరలకు మందులు అందుతున్నాయన్న ప్రధాని
- వైద్య విద్యలో విస్తరించిన అవకాశాలు



న్యూఢిల్లీ: దేశంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గత పన్నెండేళ్లుగా నిరంతర కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో చేపట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు కోట్లాది కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని చెప్పారు. ఆరోగ్య సేవలు ధనికులకు మాత్రమే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు. ఆరోగ్యకరమైన భారత్ నిర్మాణమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ప్రధాని, ఆ దిశగా చేపట్టిన కార్యక్రమాలు ఆశించిన ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య భద్రత కల్పించడంలో ఆయుష్మాన్ భారత్ పథకం కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ పథకం ద్వారా కోట్లాది మంది ఖరీదైన వైద్య చికిత్సలను ఉచితంగా పొందుతున్నారని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిన ఆయుష్మాన్ భారత్ భారత వైద్య రంగ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని మోదీ అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఆరోగ్య సేవలను విస్తరించడంలో ఈ పథకం విశేష ఫలితాలు ఇచ్చిందన్నారు. వైద్య ఖర్చుల భారం కారణంగా ఇబ్బందులు

(మిగతా 2వ పేజీలో)

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం... పికప్ వ్యాన్ బావిలో పడి 8మంది మృతి

- మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాలో ఘోర ప్రమాదం
- ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వ్యాన్ అదుపుతప్పి బావిలో పడిన వైనం
- ఈ దుర్ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి .. ఘటనా స్థలంలో సహాయక చర్యలు



మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. షోలాపూర్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ పికప్ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతి చెందినట్లు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం, మృతులంతా పండరీపూర్ తాలూకా రంజని గ్రామానికి చెందిన సాగర్ చౌగులే కుటుంబ సభ్యులు, బంధువులుగా గుర్తించారు. వీరంతా మాల్వాడ్‌లోని ఆలయంలో దర్శనం పూర్తిచేసుకుని తిరిగి తమ స్వగ్రామానికి వెళుతుండగా మాల్వాడ్-పండరీపూర్ మార్గంలో ఈ విషాదం జరిగింది. తాండూల్వాడి సమీపంలోకి రాగానే వాహనం అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన బావికి ఎలాంటి రక్షణ గోడ లేకపోవడమే ఇంతటి ఘోరానికి ప్రధాన



## హైదరాబాద్ స్ఫూర్తికి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతీక: డిప్యూటీ సీఎం భట్టి

- హైదరాబాద్ సాంస్కృతిక సామరస్యానికి ? సాలార్‌జంగ్ మ్యూజియం నిదర్శనమన్న భట్టి విక్రమార్క
- మ్యూజియం 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్, డిప్యూటీ సీఎం
- మ్యూజియం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్న భట్టి విక్రమార్క
- ఈ నెల 21 వరకు ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నిర్వహణ

హైదరాబాద్ : హైదరాబాద్ నగర స్ఫూర్తికి, సాంస్కృతిక సామరస్యానికి సాలార్‌జంగ్ మ్యూజియం నిలువెత్తు నిదర్శనమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మ్యూజియం 75వ వార్షికోత్సవం, సాలార్‌జంగ్-III, 137వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విభిన్న సంస్కృతులు, విశ్వాసాలకు నిలయంగా ఉన్న ఈ మ్యూజియం అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో పాల్గొన్న

# ఘనంగా మాజీ మంత్రి సబితమ్మ కు సన్మానం



బాలాపూర్, వార్త మిర్రర్ జిహెచ్ఎంసి 60వ మీర్ పేట్ డివిజన్ పరిధిలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో జరిగిన సాయి సామ్రాట్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి , ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను సాయి సామ్రాట్ నగర్ కాలనీవాసులు అలాగే స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ సాయి సామ్రాట్ నగర్ కాలనీలో కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న దీర్ఘకాలిక భూగర్భ డ్రైనేజీ ఔట్లెట్ సమస్యను 25 లక్షల నిధులతో శాశ్వతంగా పరిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి కి రుణపడి ఉంటామని తన నియోజకవర్గం లో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సబితమ్మ ఉండి పరిష్కరిస్తుందని అన్నారు. సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ నా భాధ్యతగా చేసిన కొంత అభివృద్ధికే నన్ను ఇంత పెద్ద ఎత్తున సన్మానించిన



కాలనీవాసులకు మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కు మాజీ యం పి టి సి ఎనుగుల అనిత యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, రాష్ట్ర బంజారా నాయకులు దీప్లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల లార్డ్స్ బీరప్ప, మాదరి రమేశ్, లక్ష్మణ్ ముదిరాజ్, మీర్ పేట్ బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, సుర్విలత శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ పంతంగి మాధవి మాజీ ఎంపీటీసీ లలిత జగన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ అబ్బనమోని గోపి యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, శ్రీనివాస్ గుప్తా, రవిందర్ రెడ్డి, నాయకులు సిద్దాల భరత్, బొమ్మని సుదర్శన్, అవినాష్ కర్రే వెంకటేష్,



పుప్పాల రామకృష్ణ, రామన్ యాదవ్, పుప్పాల చరణ్ ఉద్యమకారులు హనుమంతరావు మహిళా నాయకురాళ్ళు బిందు, నిర్మల, గీత, సరిత, పద్మ సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు దారాల మధు మరియు కాలనీ వాసులు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.



## మొక్కలను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం- శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి

### - మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో స్వచ్ఛభారత్

మాచర్ల టౌన్ వార్త మిర్రర్ ప్రతినిధి

శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో పిడబ్ల్యుడి కాలనీలో గల జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మరియు కేంద్రీయ విద్యాలయంలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మానవసేవయే.. మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి స్ఫూర్తితో మా శ్రీ రామకృష్ణ సేవ సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై మేము సైతం పాల్గొంటామని అన్నారు. శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి



## కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద పిల్లల ఆశ్రమంలో అల్పాహార వితరణ.

### - జన్మదిన సందర్భం లేదా వివాహ వార్షికోత్సవ సందర్భం నిరుపేదలకు ఆకలి తీర్చాలంటే మా సేవా సమితిని సంప్రదించాలి- కపిల్ కుమార్ అగర్వాల్

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో



వనస్థలిపురం పరిసర ప్రాంతాల్లో 12 సంవత్సరాలుగా"మానవసేవే.. మాధవ సేవ" అనే భావనతో, ప్రతిరోజు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద పిల్లల ఆశ్రమంలో, వృద్ధాప్య ఆశ్రమాలలో, నిరుపేద బస్తీల్లో, అన్న ప్రసాద వితరణ, ఉదయం అల్పాహార వితరణ, ఆలయాల్లో భక్తులకు ప్రసాద వితరణ, లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి చేస్తున్న సేవలో మీరు పాలుపంచుకోవాలంటే కృష్ణ గోపాల్ సేవాసమితి బృందాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు, స్వర్ణ నంది అవార్డు గ్రహీత, అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ గ్రహీత డా. కపిల్ కుమార్



అగర్వాల్ ను సంప్రదించాలని తెలిపారు ఈ సేవ కార్యక్రమంలో సేవా సమితి అధికారులు ఖజానాదారు కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సునీల్ దరఖండ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కృష్ణ గోపాల్ సేవా సమితిని సంప్రదించండి. సంప్రదింపు నంబర్: 8106876999

# ఎల్ నినో వచ్చేసినట్లు ప్రకటించిన ఐఎండి

### కరువు కాలం కమ్ముకొస్తుంది

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 14


భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాలు పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది బ్యాడ్ న్యూస్. ఎల్ నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) జూన్ 11వ తేదీన అధికారిక ప్రకటించటం విశేషం.

### ఎల్ నినో అంటే ఏంటీ..?

పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలుగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్ నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్ నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని స్పష్టం చేస్తుంది వాతావరణ శాఖ నివేదిక.

### ఎల్ నినో ప్రభావం ఎలా ఉంటుంది..?

సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్ లో చల్లటి వాతావరణంతోపాటు నికరంగా వర్షాలు పడతాయి. ఎల్ నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి




భూమిపైకి వేడి గాలులు వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాలు ఉంటాయి. క్లౌడ్ బరస్టులు ఉంటాయి. దీని వల్ల విపత్తులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటలు పండవు. ఆదాయం లేక రైతులు, రైతు కూలీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్ నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు పంటలు సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

**తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి**

## చతుర్దశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జూన్ 14



ఆదివారం భానువాసరే అధిక జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం చతుర్దశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి, సహాయ కార్య దర్శి భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, వేముల రాజేష్, నాగరాజు, మహేష్, శ్రీనివాస మూర్తి, హరీష్, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుడు మృతి

### ఉద్యమకారుల ప్రజా ప్రతినిధుల, నాయకుల సంతాపం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ఎనగందుల లింగంగౌడ్ గుండె పోటుతో అకాల మృతి చెందారు. ఆయన ప్రజా ఉద్యమాలలో సుపరిచితులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీలో కీలకంగా బాధ్యతలు నిర్వహించి స్వరాష్ట్ర కాంక్షను ఆనాటి ప్రభుత్వాలకు వినిపించడం లో ఆయన కృషి అని నిర్వచనీయం. ఎల్ఐసి ఏజెంట్ గా మందికి జీవన భద్రత కల్పించిన ఆయన సేవలు చిరస్మరణీయం. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాయికల్ పట్టణానికి వారి సతీమణి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. ఆయన సేవలను స్మరించకుంటు ప్రజా నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## గొల్లూరి వెంకటేష్ సాగర్ ను పరామర్శించిన- మిత్రులు ఉప్పల శ్రీనివాస్- బద్దుల మురళి యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సగర సంఘం నాయకులు గొల్లూరి చంద్రయ్య సాగర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు ఉప్పల శ్రీనివాస్, బద్దుల మురళి యాదవ్ తన మిత్రుడు గొల్లూరి వెంకటేష్ ని పరామర్శించారు. కుటుంబ పెద్ద కోల్పోవడం బాధాకరమని ఇంటి పెద్దగా ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి పెద్దగా ముందు నడవాల్సిన బాధ్యత నీపై ఉందని వెంకటేష్ కు తెలిపారు

## కిష్టంపేట్ లో ఆయిల్ పామ్ తోట దగ్ధం

### నిప్పు పెట్టిన దుండగులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట లో గల దళిత రైతులు ఏనుగుంటి రాజేశం, ఏనుగుంటి నరేష్ కి చెందిన ఆయిల్ ఫాం తోటకు ఎవ్వరో గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టగ పామ్ ఆయిల్ పంట దాదాపు చెట్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయి భారీ పంట నష్టం జరిగింది. అయితే వారి పక్కన పొలం ఉన్న రైతులే నిప్పశీటించారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కావున సదరు అధికారులు స్పందించి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి శిక్షించాలని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేసారు.




## తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారంతో వేణుకు సత్కారం

వార్త మిర్రర్, మందమర్రి, జూన్ 14:

సమాజ సేవలో విశేష కృషి చేసిన మందమర్రి పట్టణానికి చెందిన గోల్డ్ అప్రైజర్ బ్రహ్మశ్రీ కటుకోజ్వల వేణుకు ప్రతిష్ఠాత్మక తెలంగాణ స్ఫూర్తి నంది గౌరవ పురస్కారం దక్కింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెలుగు వెలుగు సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వేణు సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. పురస్కారం అందుకోవడం పట్ల బ్రహ్మశ్రీ కటుకోజ్వల వేణు హర్షం వ్యక్తం చేశారు. సమాజానికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తానని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తన సేవలకు లభించిన ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు వేణును అభినందించారు. ఆయనకు లభించిన ఈ పురస్కారం మందమర్రి ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. సామాజిక సేవకు అంకితమైన వ్యక్తులను గౌరవించడం ద్వారా సమాజంలో సేవాభావం పెంపొందుతుందని, ఇలాంటి పురస్కారాలు యువతకు స్ఫూర్తినిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## ప్రమాదకరంగా మారిన కరెంట్ తీగలు



వార్త మిర్రర్ మందమర్రి జూన్ 14:మండలం లోని పాన్నారం గ్రామపంచాయతీ పరిధిలో ఇండ్లపై నుండే ప్రమాదకరంగా 11 కెవి విద్యుత్ తీగలు ఉండడం పట్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఊపిరి బిగ పట్టుకుని కాలం వెళ్ల ధీయాల్సిన పరిస్థితి నెలకొంది,11కెవి విద్యుత్ తీగలను సరిచేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులను కోరినప్పటికీ పట్టించు కోవడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇళ్లపై నుండి ప్రమాద కరంగా ఉన్న 11 కెవి విద్యుత్ తీగలను దూరంగా తరలించాలని, అంతేకాకుండా శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## జి ఏ జి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్ధులకు సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ శాంతి కుమార్

ఎల్బీనగర్ 14 జూన్:వనస్థలిపురం డివిజన్ చింతలకుంట గ్రౌండ్ లో జిఏజి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ గట్టు అనిల్ కుమార్ గౌడ్ కరాటే శిక్షణలో వివిధ శిక్షణలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిలభారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూరెళ్ళ వేములయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని సురేందర్ గౌడ్, వనస్థలిపురం గవర్నమెంట్ హాస్పిటల్ డా. గంధం శాంతి కుమార్ గౌడ్ మరియు హోమ్ మినిస్టర్ పెషి సెక్షన్ ఆఫీసర్ సతీష్ కుమార్ గౌడ్ గారు మరియూ స్థానిక యువకులు బైరి.శివాగౌడ్ రోహిత్ కూరెళ్ళ తనుజ్ గౌడ్ హరీష్ కూరెళ్ళ సాత్విక్ గౌడ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లాలపేట్ లో ఘనంగా బీఎల్ఏల శిక్షణ కార్యక్రమం

...ఓటరు జాబితా సవరణలో నాయకులు కీలక పాత్ర పోషించాలి: ఖమ్మం ఎంపీ. రామసహాయం రఘురాంరెడ్డి





సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 14: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లాలాపేటలోని నఫీస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య నాయకులు హాజరై బీఎల్ఏలకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కైలాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బూత్ పరిధిలో అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి జాబితాలో నమోదు చేయడం, కొత్త ఓటర్ల పేర్లు చేర్చడం, తప్పులను సవరించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను తొలగించడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, సమగ్రతను కాపాడేందుకు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో బీఎల్ఏలు, కార్యకర్తల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి బూత్‌లో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీడీ అమర్‌నాథ్ గౌడ్, జామా అనిల్, బ్రహ్మజీ, కిషోర్ యాదవ్, పర్వేజ్ , గండికోట కుమార్, రాజేందర్ యాదవ్, శిల్పా చారి, షకీల్, వహీద్, గుంటి కృష్ణ, గణేష్ యాదవ్, శైలేందర్, అనిరుద్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు.

# ఓయూ క్యాంపస్‌లో జింకల మల్లేష్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు సవరణ కార్యక్రమం





సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 14 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్‌లోని క్యాంప్ నంబర్-6 పరిధిలో బూత్ నంబర్లు 218, 219, 220లకు సంబంధించిన ప్రత్యేక ఓటరు నమోదు సవరణ (సర్) కార్యక్రమాన్ని జింకల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జ్‌గా సుందర్ వ్యవహరించగా, ఓయూ క్యాంపస్ బీఆర్ఎస్ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేక హాజరుగా సుందర్, జింకల మల్లేష్ (జీహెచ్ఎంసీ మాజీ జనరల్ సెక్రటరీ) హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించారు. పార్టీ శ్రేణులు బూత్ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. ఖాజా పాషా, యాకూబ్ షరీఫ్, ముజీహీద్, అరుణ్ కుమార్, సబర్, వరికుప్పల శ్యామ్, జాకర్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, ఇషాక్, అలీ, ఫయాక్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను నిర్వాహకులు అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృతజ్ఞతగా సబితా ఇంద్రారెడ్డికి ఘస్త్రన సత్కారం



బాలాపూర్ జూన్ 14(వార్త మిర్రర్): - జీహెచ్ఎంసీ 60వ మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో సాయి సామ్రాట్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి సామ్రాట్ నగర్ కాలనీవాసులు, స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, సాయి సామ్రాట్ నగర్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ ఔట్లెట్ సమస్యను రూ. 25 లక్షల నిధులతో శాశ్వతంగా పరిష్కరించినందుకు కాలనీవాసుల తరపున ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సబితమ్మ ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలో భాగంగా చేసిన అభివృద్ధి పనులకు ఇంత పెద్ద ఎత్తున సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాలనీవాసులకు, మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కి, మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల లార్డ్స్ బీరప్ప, మాదరి రమేశ్, లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, మేకల యాదగిరి, సుర్విలత శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, పంతంగి మాధవి, లలిత జగన్, అబ్బనమోని గోపి యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, శ్రీనివాస్ గుప్తా, రవిందర్ రెడ్డి, నాయకులు సిద్దాల భరత్, బొమ్మని సుదర్శన్, అవినాష్ కర్రే వెంకటేష్, పుప్పాల రామకృష్ణ,రామన్ యాదవ్, పుప్పాల చరణ్ ఉద్యమకారులు హనుమంతరావు మహిళా నాయకురాళ్ళు బిందు, నిర్మల, గీత, సరిత రెడ్డి, నూర్జహాన్, పద్మ, సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు దారాల మధు మరియు కాలనీ వాసులు వివిధ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హర్షగూడలో కాంగ్రెస్కు భారీ షాక్

- సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో భారీ చేరికలు



బాలాపూర్ జూన్ 14(వార్త మిర్రర్): - మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ 67వ మంకల్ డివిజన్ పరిధిలోని హర్షగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ, మహేశ్వరం అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శిస్తూ, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, స్థానం కల్పిస్తామని తెలిపారు.. అభవృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ తోనే మహేశ్వరం భవిష్యత్ ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లక్ష్మయ్య, వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ రాజు, మరియు పార్టీలో జాయిన్ అయిన వారు మాజీ సర్పంచ్ లక్ష్మణ్, అజయ్, శ్రీనివాస్, జె రాజు , రవి, నరేందర్, జగన్, రమేష్, సురేష్, ఉమ్లా, సాయి గౌడ్, యాదయ్య గౌడ్, సతీష్, విజయ్ కుమార్, శ్రీను, గోవింద్, మరియు ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్షనాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ అసోసియేషన్ నాయకులు క్షమాపణ చెప్పాలి..

సెంట్రింగ్ అసోసియేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం....మల్లెల శ్రీను



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 14 ... భవన నిర్మాణ రంగాల కార్మికులపై అనుచిత వాఖ్యలు చేసిన సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు భేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని యెడల సెంట్రింగ్ అసోసియేషన్ కార్యలయాన్ని ముట్టడిస్తామని లాలాపేట శ్రీ లక్ష్మీ దుర్గా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం లాలాపేటలోని శ్రీ లక్ష్మీ దుర్గా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతు సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో మాట్లాడటం సరికాదన్నారు. వారి రెచ్చగొట్టే వ్యాఖ్యలను మానుకోవాలని హితవు పలికారు. భవన నిర్మాణ రంగాల కార్మికులకు భవన నిర్మాణ పనులతో పాటు సెంట్రింగ్ పనులు కూడా తెలుసన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. సెంట్రింగ్ అసోసియేషన్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లెల శ్రీను, ప్రధాన కార్యదర్శి మల్లికార్జునన్, సుబ్బారావు, సుధాకర్, మాదవ్, విఠల్, మాల్యాద్రి, మోహన్, శ్రీను, అనాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ఊర్కొండ నూతన ఎస్ఐ రమాదేవికి ఘన సన్మానం

కల్వకుర్తి, జూన్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-

ఊర్కొండ మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) రమాదేవి ని ఆదివారం బీజేపీ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ యువ నాయకుడు బొల్గం దివాకర్ గౌడ్ మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి అన్యాయాలు జరగకుండా పోలీసు శాఖ అండగా నిలవాలని ఎస్ఐ రమాదేవిని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా బీజేవైఎం తెలంగాణ యువ నాయకులు అరవింద్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ :శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నృత్య దీక్షలయా నాట్య గురువులు శ్రీమతి లక్ష్మి శంకర్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. తాండవ నృత్యకారి, లక్ష్మి ప్రవేశం, దశావతార శబ్దం, శివ పంచాక్షరీ, కృష్ణ శబ్దం, వసంత తిల్లాన, మంగళం అంశాలను కళాకారులూ ఆశ్రిత, పూర్విక, శాన్వి, జాహ్నవి, సమైరా, జీవిత, సరయు, గీతికా, సుదీప్తి, రిషిత , గాయత్రీ, అమృత, సిదిక్ష ఆశ్రిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మాదాపూర్ లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు......




మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీసులు, ఎస్‌వోటీ కూకట్‌పల్లి బృందం సంయుక్తంగా నిర్వహించిన దాడిలో డ్రగ్స్ విక్రయాలు, వినియోగానికి సంబంధించిన ముఠాను పట్టుకుని భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చంద్ర నాయక్ తండాలోని ఓ అపార్ట్‌మెంట్‌పై దాడి నిర్వహించగా, విజయవాడకు చెందిన ధనేకుల తరుణ్ తేజా (22) వద్ద 15 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 382 గ్రాముల ఓజీ కుష్ గంజాయి, 9 మొబైల్ ఫోన్లు, 2 తూకం యంత్రాలు, డ్రగ్స్ వినియోగం, ప్యాకింగ్‌కు ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అతడు విజయవాడకు చెందిన కార్తిక్, పృథ్వీ అనే వ్యక్తుల నుంచి డ్రగ్స్ తెప్పించి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. పరారీలో ఉన్న వారిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదే ఫ్లాట్‌లో ఉద్యోగాల కోసం వచ్చిన ఎనిమిది మంది యువకులు మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్లు గుర్తించి విచారించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలు సహకరించాలని, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పంచ పరివర్తన ద్వారానే హిందూ సమాజ పరివర్తన...

## కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 14

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సద్భావన కమిటీ ఆధ్వర్యంలో అదివారం రోజు ఉదయం రాయికల్ మండల కేంద్రంలోని గుడికోట ఆవరణలో గల ఫంక్షన్ హాల్‌లో అన్ని కులాల మండల స్థాయి నాయకుల సద్భావన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్, మేడిపెల్లి, భీమారం, కోరుట్ల మండలాలకు చెందిన వివిధ కుల సంఘాల పెద్దలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలు, పర్యావరణ పరిరక్షణ, పంచ పరివర్తన్ విస్తృతంగా చర్చించారు. కుటుంబ ప్రభోధన్ లో భాగంగా కుటుంబ వ్యవస్థ బలోపేతం, వారానికి ఒకసారి కుటుంబంతో కలిసి దేవాలయ దర్శనం, కలిసి భోజనం, భజనలు, తీర్థయాత్రలు చేయడం. పిల్లలకు రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చెప్పడం, ఇంట్లో మాతృభాషలో మాట్లాడడం, పర్యావరణ పరిరక్షణలో లో భాగంగా చెట్లు పెంచడం, విద్యుత్-నీరు పొదుపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ, పరిసరాల పరిశుభ్రత, సామాజిక సమరసతలో భాగంగా కుల, మత భేదాలు లేకుండా అందరం ఒకటిగా జీవించాలి అనే సందేశం, "మనమంతా హిందువులం -- మనమంతా బంధువులం", గడపలోపలే కులం, గడప దాటితే హిందువులం అనే భావనను బలపరిచాలన్నారు. స్వదేశీ ఆచరణలో భాగంగా స్వదేశీ వస్తువుల వినియోగం, భారతీయ భాషల ప్రోత్సాహం, సనాతన సంప్రదాయాల పాటింపు. పౌర నియమాలలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, క్యూ విధానం అనుసరించడం, పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడం, దేశభక్తి భావన పెంపొందించుకోవడం. ఈ సదస్సులో మాట్లాడిన ప్రముఖులు వ్యక్తి మార్పు ద్వారానే సమాజ మార్పు సాధ్యమని, పంచ పరివర్తన్ ద్వారా హిందూ సమాజం బలోపేతం అవుతుందని తెలిపారు. వ్యక్తి నిర్మాణం, ధర్మ పరిరక్షణే సంఘం ధ్యేయమని చెప్పారు. సంఘం నిత్యశాఖల ద్వారా దేశభక్తి, సేవాభావం కలిగిన వ్యక్తులను తీర్చిదిద్దుతుందని వివరించారు. సమాజంలో ఐక్యతతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో విలువల పరిరక్షణ, పర్యావరణ చైతన్యం, సామాజిక ఐక్యతకు కొత్త దిశ చూపినట్లుగా ఉంటుందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్స్ కల్లెడ ధర్మపురి, కూనారపు భూమేష్, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, కార్యక్రమ సంయోజక్ తోపారపు రవీందర్, సహసంయోజక్ ఎద్దండి ముత్యంపు రాజు, ఖండ సహకార్యవాహ్ మెండె అంజయ్య, జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ, రాయికల్ నగర కార్యవాహ్ చెంగళి మహేష్, గన్నవరం గంగాధర్, తురగ రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, కాయితి గంగాధర్, బొంగోని భూమాగౌడ్, ఇటిక్యాల విడిసి చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్, కురిసెంగ వేణు, సామల్ల సతీష్, దాసరి గంగాధర్, కాస శంకరచారీ, రామరాజు, చెంగళి గంగాధర్, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, ఏనుగు ముత్యం రెడ్డి, సాయిరాజ్ గౌడ్, వాకిటి గంగారెడ్డి, తిరుపతి నాయక్, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# నిర్మాతగా సమంత

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఋఝుఝుత్ర్ఝు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హెూం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# 90 కాస్ట్యూమ్స్‌లో



ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు.
అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.



# వచ్చే నెలలో కొత్త హంగామా




# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్విరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్విరాజ్ సుకుమారన్ హెూం బ్యానర్ పృథ్విరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.